ప్రజాజ్యోతి
భద్రాద్రి కొత్తగూడెం
ఆదివారం | 26 | మే | 2024 | పేజీలు : 5



# భారీగా... గంజాయి పట్టివేత

## 165 ప్యాకెట్లలో 359 కేజీలు

**అశ్వారావుపేట, మే 25, ప్రజాజ్యోతి:**

ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం నుంచి అక్రమంగా తరలిస్తున్న 359 కేజీల నిషేధిత గంజాయిని అశ్వారావు పేట పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. ఎస్ ఐ శ్రీరాముల శ్రీను తెలిపిన వివరాలు ప్రకారం అశ్వారావు పేటలోని జంగారెడ్డిగూడెం రోడ్డులో గల శ్రీ షిరిడి సాయిబాబా మందిరం ఎదురుగా వాహన తనిఖీలు చేయుచున్న పోలీసులకు సుమారు మధ్యాహ్నం 12.45 గంటల సమయంలో ఏపీ 02 ఎక్స్ 1939 గల తెలుపు రంగు బొలెరో వాహనంలో నలుగురు వ్యక్తులు పనసకాయల లోడుతో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని అల్లూరి సీతారామరాజు జిల్లా దారకొండ నుండి బయలుదేరి అశ్వారావు పేట మీదుగా హైదరాబాద్ నగరంలోని దూల్పేట వెళుతున్నారు. ముందస్తుగా నమ్మదగిన సమాచారం మేరకు ఆ వాహనాన్ని ఆపిన పోలీసులు తనిఖీ చేస్తుండగా వెనుక పనసకాయల మధ్యలో బ్రౌన్ కలర్ టేప్ తో చుట్టబడిన 165 గంజాయి ప్యాకెట్లను గుర్తించారు. ఆ వ్యాన్ లోని వ్యక్తులను విచారించగా తమ పేర్లు విక్రమ్ సింగ్, సైలందర్ సింగ్ అని వారికి బొలెరో వ్యాన్ తో పాటు నగదును ఇచ్చి గంజాయి కొనుక్కొని తీసుకురమ్మని పంపించారని వారికి మార్గమధ్యంలో రాజమండ్రి వద్ద చింతామణి సంతోష్ సింగ్, రామ్ పూరి గోపి సింగ్ అను ఇద్దరు వ్యక్తులు బొలోరో వ్యాన్ లో ఎక్కి హైదరాబాద్ తీసుకు వెళుతున్నారని తెలిపారన్నారు. ఇట్టి గంజాయిని హైదరాబాదులోని ఆదిత్య సింగ్, మహేందర్ సింగ్ అనే వ్యక్తులకు అమ్మటానికి తీసుకెళుతున్నట్లు కూడా వారు అంగీకరించారన్నారు. 165 ప్యాకెట్లలోని 359 కేజీల నిషేధిత గంజాయిని స్వాధీనం చేసుకొని పట్టుబడిన నిందితులతో పాటు దీనికి సంబంధించిన మొత్తం 11 మంది వ్యక్తులపై కేసు నమోదు చేసి వీరందరినీ రిమాండ్ నిమిత్తం కోర్టుకు తరలించడం జరిగిందని ఎస్ఐ శ్రీరాముల శ్రీను తెలిపారు.

# ఓటు హక్కు వినియోగించుకునేందుకు ఓటర్లకు సహకారం అందించాలి

### జిల్లా ఎన్నికల అధికారి డాక్టర్ ప్రియాంక అల

**భద్రాద్రి కొత్తగూడెం బ్యూరో, మే 25, ప్రజాజ్యోతి:**

వరంగల్- ఖమ్మం- నల్గొండ శాసనమండలి ఉప ఎన్నికకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేశామని, ఓటర్లు స్వేచ్ఛగా తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని, ఈనెల 27న ఉదయం 8 గంనుండి సాయంత్రం 4 గంటల వరకు పోలింగ్ జరుగుతుందని ఒక ప్రకటనలో తెలిపారు. వరంగల్- ఖమ్మం - నల్గొండ శాసనమండలి పట్టభద్రుల ఉప ఎన్నిక పోలింగ్ కు నియోజకవర్గంలో ఓటు హక్కు ఉన్న కేంద్ర ,రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులు ఈ నెల 27 న శాసనమండలి ఉపఎన్నికకు జరిగే పోలింగ్ లో ఓటు హక్కు వినియోగించుకునేందుకుగాను

మిగతా 2 లో..



# విద్యార్థులు భవిష్యత్తులో ఉన్నత చదువులను అభ్యసించాలి : జిల్లా ఎస్పీ




**కొత్తగూడెం క్రైమ్, మే 25, ప్రజాజ్యోతి:**

కొత్తగూడెం పట్టణంలోని ఐఎంఏ ఫంక్షన్ హాల్ నందు జిల్లా ఇంటర్మీడియట్, పదో తరగతి ఫలితాల్లో మంచి ఉత్తీర్ణత సాధించిన పోలీస్ సిబ్బంది యొక్క పిల్లలను జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ఐపిఎస్ ఘనంగా సత్కరించారు. జిల్లా పోలీస్ శాఖలో వివిధ విభాగాలలో పని చేస్తున్న పోలీసు అధికారులు మరియు సిబ్బందికి పిల్లలు 35 మంది విద్యార్థినీ, విద్యార్థులను ఎస్పీ ప్రత్యేకంగా అభినందించారు. భవిష్యత్తులో కూడా ఉన్నత చదువులను అభ్యసించి మంచి ర్యాంకులను సాధించి తమ తల్లిదండ్రులకు, మన ప్రాంతానికి మంచి పేరు తీసుకురావాలని ఈ సందర్భంగా ఎస్పీ సూచించారు. పోలీస్ శాఖలో అహర్నిశలు ఎంతో కష్టపడి విధులు నిర్వర్తిస్తున్న తమ తల్లిదండ్రుల కలలను

మిగతా 2 లో..

# ప్రశ్నించే గొంతుక... తీన్మార్ మల్లన్నను గెలిపించండి

### వైరా శాసనసభ్యులు రాందాస్ నాయక్



**జూలురూపాడు, మే 25, ప్రజాజ్యోతి:**

ఖమ్మం వరంగల్ నల్గొండ పట్టభద్రుల కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్సీ అభ్యర్థిగా పోటీ చేయుచున్న ప్రశ్నించే గొంతుక తీన్మార్ మల్లన్న ను అత్యధిక మెజారిటీతో గెలిపించాలని వైరా శాసనసభ్యులు రాందాస్ నాయక్, కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు పువ్వాళ్ళ దుర్గా ప్రసాద్ పిలుపునిచ్చారు. శనివారం కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో తీన్మార్ మల్లన్న గెలుపు కోసం జూలురూపాడు మండల కేంద్రము లో కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో పట్టభద్రులను కలిసి చైతన్య స్ఫూర్తిగా నిలిచిన తీన్మార్ మల్లన్నకు మొదటి ప్రాధాన్యత ఓటు వేసి, గెలిపించాలని కోరారు . ఈ సందర్భంగా జరిగిన పట్టభద్రుల సమావేశంలో వైరా శాసనసభ్యులు రాందాస్ నాయక్ మాట్లాడుతూ గత కొన్ని సంవత్సరాలు

మిగతా 2 లో..

## విద్యార్థులు భవిష్యత్తులో ఉన్నత చదువులను అభ్యసించాలి : జిల్లా ఎస్పీ




(మొదటి పేజీ తరువాయి)

సాకారం చేయాలని తెలిపారు. జీవితంలో నీతి,నిజాయితీ పట్టుదలతో సాధిస్తే సాధ్యం కానిది ఏదీ లేదని తెలియజేసారు. ఇంటర్మీడియట్ మరియు డిగ్రీ చదివే దశలోనే విద్యార్థుల భవిష్యత్ ఆధారపడి ఉంటుందని అన్నారు. ఈ దశలో కష్టపడి చదివుకుని భవిష్యత్తులో మంచి స్థానానికి చేరుకొని తల్లిదండ్రులు గర్వపడేలా నడుచుకోవాలని సూచించారు. పోలీస్ కుటుంబం నుంచి వచ్చిన తాను కూడా తన తల్లీదండ్రుల కష్టం, కృషి వల్లనే కష్టపడి చదివానని తెలియజేసారు. ఎన్ని కష్టాలు ఎదురైనా లక్ష్యాన్ని చేరే వరకు పట్టుదలతో కృషి చేయాలని అన్నారు. అనంతరం ఈ కార్యక్రమంలో పాల్గొన్న మెరిట్ సాధించిన పోలీస్ కుటుంబాల పిల్లలకు వారి తల్లీదండ్రుల సమక్షంలో ఎస్పీ ప్రశంసా పత్రాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో ట్రైనీ ఏఎస్పీ విక్రాంత్ సింగ్ ఐపిఎస్,కొత్తగూడెం డిఎస్పీ రెహమాన్,ఇల్లందు డిఎస్పీ చంద్ర భాను,ఎస్బి ఇన్స్పెక్టర్ నాగరాజు, వెల్ఫేర్ ఆర్ఐ కృష్ణారావు, ఎంటిఓ సుధాకర్, ఆర్ఐ హెూమ్ గార్డ్స్ నరసింహరావు, ఆర్ఐ ట్రైనింగ్స్ నాగేశ్వరరావు పాల్గొన్నారు.

## ఓటు హక్కు వినియోగించుకునేందుకు ఓటర్లకు సహకారం అందించాలి : జిల్లా ఎన్నికల అధికారి డాక్టర్ ప్రియాంక అల

(మొదటి పేజీ తరువాయి)

స్పెషల్ క్యాజువల్ లీవ్ మంజూరు చేస్తూ కేంద్ర ఎన్నికల సంఘం ఉత్తర్వులు జారీ చేసిందని జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి, డాక్టర్ ప్రియాంక అల ఒక ప్రకటనలో తెలిపారు. ఇదే నియోజకవర్గ పరిధిలో ఓటరు గా ఉండి ప్రైవేటు యాజమాన్యాలు, వాణిజ్య సంస్థలు పారిశ్రామిక సంస్థలలో పనిచేసే ఓటర్లు వారి ఓటుహక్కును వినియోగించుకునేందుకు గాను యాజమాన్యాలు ఆరోజు వారి ఉద్యోగులకు విధులకు ఆలస్యంగా వచ్చేందుకు అనుమతి ఇవ్వటం కానీ, లేదా వారు పని చేసే షిఫ్ట్ లను సవరించడం లేదా పనివేళల్లో వెసులుబాటు కల్పించడం ద్వారా ఓటు హక్కువినియోగించుకునేందుకు అవకాశం కల్పించాలని ఆదేశించినట్లు ఆమె తెలిపారు. ఓటర్లందరూ వారి ఓటు హక్కును వినియోగించుకునేందుకు ప్రభుత్వ, ప్రైవేటు యాజమాన్యాలు, వ్యాపార,వాణిజ్య సంస్థలు, పారిశ్రమక సంస్థలు వారి ఉద్యోగులకు పూర్తి సహకారం అందించాలని జిల్లా కలెక్టర్ కోరారు.

## ప్రశ్నించే గొంతుక తీన్మార్ మల్లన్నను గెలిపించండి

### వైరా శాసనసభ్యులు రాందాస్ నాయక్

(మొదటి పేజీ తరువాయి)

నుండి తన సొంత యూట్యూబ్ ఛానల్ ద్వారా తెలంగాణ ప్రజలను చైతన్య పరుస్తూ కెసిఆర్ ని ఓడించి కాంగ్రెస్ పార్టీ విజయంలో కీలకపాత్ర వహించిన వ్యక్తి తీన్మార్ మల్లన్న అని, రెండు సంవత్సరముల క్రితం టిఆర్ఎస్ అభ్యర్థి పల్లా రాజేశ్వర్ రెడ్డి పై ఇండిపెండెంట్ గా పోటీ చేసి స్వల్ప తేడాతో ఓడిపోవడం జరిగిందని, ఎప్పటికప్పుడు ప్రభుత్వాన్ని నిలదీస్తూ ప్రశ్నించే తత్వం ఉన్న తీన్మార్ మల్లన్న ను గెలిపించుకొని శాసనమండలికి పంపించవలసిన అవసరం ఉన్నదని అన్నారు. గతంలో ప్రభుత్వాన్ని ప్రశ్నించినందుకే అధికార పార్టీ అక్రమ కేసులు బనాయించి మల్లన్న ను జైలుకు పంపించడం జరిగిందని, ఇప్పటికీ పోలీస్ స్టేషన్ లకు కోర్టుకి వాయిదాలకు తిరుగుతూ వున్నాడని, ఎన్ని నిర్బంధాలు ఎదురైనా మొక్కవోని ధైర్యంతో బీసీ ఎస్సీ ఎస్టీ సామాజిక వర్గాలను చైతన్య పరుస్తూ ఈనాటికీ యూట్యూబ్ ఛానల్ ద్వారా ప్రజలకు దగ్గరవుతున్న మల్లన్న కు పట్టభద్రులంతా ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించవలసిందిగా కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ నాయకులు బోర్ర రాజశేఖర్, జూలూరుపాడు సొసైటీ చైర్మన్ లేళ్ల వెంకటరెడ్డి, ఎంపీటీసీ మధుసూదన్ రావు, జూలూరుపాడు కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు మాలోత్ మంగీలాల్ , వేల్పుల నరసింహారావు, నర్వినేని పుల్లారావు , రోకటి సురేష్ , దుద్దుకూరి సుమంత్, జనార్ధన్ పోతురాజు నాగరాజు , మోదుగు రామకృష్ణ, మిరియాల కిరణ్ కుమార్ , ప్రజా ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

## కారుణ్య మృతిపై సిట్టింగ్ జడ్జితో విచారణ జరిపించాలి



భద్రాచలం,మే 25,ప్రజాజ్యోతి

భద్రాచలం లోని ప్రైవేట్ మారుతి నర్సింగ్ కళాశాలలో చదువుతున్న మొదటి సంవత్సర మాదిగ విద్యార్థిని పగిడిపల్లి కారుణ్య అనుమానస్పద మృతి పై ప్రభుత్వం స్పందించి సెట్టింగ్ జడ్జితో విచారణ జరిపి కళాశాల యాజమాన్యంపై చట్ట పరమైన చర్యలు తీసుకొని మరే విద్యార్థినికి అన్యాయం జరగకుండా భద్రత కల్పించాలని ఎమ్మార్పీఎస్ ఎంఎస్పి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. పగిడిపల్లి కారుణ్య మృతి పట్ల అనేక అనుమానాలు కనిపిస్తున్నాయని, కళాశాల యాజ మాన్యం కుమారుడి నిర్లక్ష్యం వేధింపుల వల్లనే విద్యార్థిని చనిపోయిందని బలమైన వాదనలు వినిపిస్తున్న ప్రభుత్వ అధికారులు యాజమాన్యంపై చట్ట పరమైన చర్యలు ఎందుకు తీసుకోలేదు అన్నది అనుమానాలకు దారితీస్తుందని ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు ఎం ఎస్ పి జిల్లా అధికార ప్రతినిధి అలవాల రాజా మాదిగ పెరియర్ అనుమానం వ్యక్తపరిచారు. మాదిగ విద్యార్థిని చనిపోతే కుటుంబ సభ్యులను మభ్యపెట్టి ఆశ చూపించి 25 లక్షలు రూపాయల డబ్బుతో మారుతి కళాశాల యాజమాన్యం మధ్యవర్తుల సహాయంతో హత్యను, ఆత్మహత్యగా చిత్రీకరించి మసిబూసి మారేడు కాయ చేస్తున్నారని అన్నారు. ప్రతి రోజు కళాశాల యాజమాన్యం మాదిగ విద్యార్థుల పట్ల వివక్షత కూడిన వేధిం పులు, మానసిక ఒత్తిడి కి గురి చేయడం జరుగుతుందని, మారుతి కళాశాల పై ప్రభుత్వ ఉన్నత అధికారులకు ఆర్థిక స్నేహ సంబంధాల వల్ల మారుతి కళాశాల పై ఎటువంటి చర్యలు తీసుకోకుండా యాజమాన్యాన్ని కాపాడడం స్పష్టంగా కనిపిస్తుందని అన్నారు. పగిడిపల్లి కారుణ్య మృతికి కారణ మైన కళాశాల యాజమాన్యం పై ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ నమోదు చేయాలని, అనుమానాస్పద మృతి పై సిట్టింగ్ జడ్జితో పూర్తి ఎంక్వయిరీ జరిపించాలని, మృతి కి కారణమైన మారుతి నర్సింగ్ కళాశాల గుర్తింపు తక్షణమే రద్దు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. లేని పక్షంలో ఎమ్మెస్పి ఎమ్మార్పీఎస్ ,అనుబంధ సంఘాల ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమాలు తప్పవని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెస్ పి రాష్ట్ర నాయకులు జినక ఇస్తారి మాదిగ,జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ ఇసంపల్లి కృష్ణ మాదిగ, జిల్లా ప్రధాన కార్యదర్శి చంగల గురునాథం మాదిగ, జిల్లా ఉపాధ్యక్షులు నల్లగట్ల ఎంకన్న మాదిగ, ఎంఎంఎస్ జిల్లా అధ్యక్షురాలు మేకలత మహాజన్, అధికార ప్రతినిధి తెల్లని సమ్మక్క, ఉపాధ్యక్షురాలు కుంచెర్ల కుమారి, గద్దల కృష్ణవేణి, కొప్పుల నాగమణి మాదిగ తదితరులు పాల్గొన్నారు.

## రాకేష్ రెడ్డిని అత్యధిక మెజార్టీతో గెలిపించాలి



టేకులపల్లి, మే25, ప్రజాజ్యోతి:

నల్లగొండ -ఖమ్మం- వరంగల్ ఉప ఎమ్మెల్సీ ఉప ఎన్నికల్లో పట్టభద్రులు బీఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్సీ అభ్యర్థి ఏనుగుల రాకేష్ రెడ్డిని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని సొసైటీ చైర్మన్ లక్కినేని సురేందర్ రావు కోరారు. శనివారం మండలంలో ముత్యాలంపాడు క్రాస్ రోడ్డు, ముత్యాలంపాడు గ్రామాలలో ముమ్మర ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పట్టభద్రులు ఆలోచించి బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి రాకేష్ రెడ్డి భారీ మెజార్టీతో గెలిపించాలన్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు బొమ్మెర్ల వరప్రసాద్ గౌడ్, బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## నూతనంగా ఎంపికైన ఎంపీపీకి ఘన సన్మానం



టేకులపల్లి, మే 25, ప్రజాజ్యోతి:

మండలంలో నూతనంగా ఎంపికైన యంపిపి బానోత్ మౌనికను శనివారం ఎమ్మెల్యే కోరం కనకయ్య సతీమణి కోరం లక్ష్మి శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ పార్టీ కిసాన్ చైర్మన్ ఏలూరి కోటేశ్వరరావు, పార్టీ నాయకులు కొమరం చిట్టిబాబు, మాలోత్ హేమల నాయక్, ఇల్లందు నాయకులు జాఫర్ , సాంబమూర్తి పాల్గొన్నారు.

## స్కూల్ యూనిఫాంలు సకాలంలో అందించాలి



బూర్గంపహాడ్, మే 25, ప్రజాజ్యోతి

ప్రభుత్వ పాఠశాలను ప్రారంభించే లోపు స్కూల్ యూనిఫాంలు సకాలంలో అందించాలని ఎంపీడీవో జమలారెడ్డి ఆదేశించారు. మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయంలో ఐకెపి సిబ్బందితో శనివారం సమీక్ష సమావేశం ఏర్పాటు చేశారు. ఆయన మాట్లాడుతూ మండల వ్యాప్తం గా వారి వారి క్లస్టర్ పరిధిలో ఉన్న పాఠశాలలో చదువుతున్న విద్యార్థులకు సకాలంలో యూనిఫాం అందజేసేలా చర్యలు తీసుకోవాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో ఐకెపి ఎపిఎం నాగర్జున సిసిలు తులసి, రాంబాబు, అరుణ , పాల్గొన్నారు.

## గుండెపోటుతో ఒకరు, బ్రెయిన్ స్ట్రోక్ తో మరొకరు మృతి

గుండాల, మే 25, ప్రజాజ్యోతి:



హార్ట్ స్ట్రోక్ తో ఒకరు, బ్రెయిన్ స్ట్రోక్ తో మరొకరు మృతి చెందిన ఘటన మండలంలో చోటు చేసుకుంది. కుటుంబ సభ్యులు తెలిపిన వివరాల ప్రకారం..మామ కన్ను గ్రామానికి చెందిన గొగ్గల సత్యం (38 ) ఉదయాన్నే లేచి వాకింగ్ కి వెళ్లి వచ్చి ఇంట్లోకి రాగానే గుండెల్లో నొప్పి వస్తుందని చెపుతూ కుప్పకూలిపోయాడని, వెంటనే కుటుంబ సభ్యులు 108 కి ఫోన్ చేసి ఆస్ప త్రికి తీసుకువచ్చేలోగానే మృతి చెందినట్లు చెప్పారు. ముత్తపురం గ్రామానికి చెందిన పూనెం పాపయ్య అనే రైతు రాత్రి తలనొప్పోందని చెప్పడంతో ఆసుపత్రికి తీసుకువచ్చి ట్రీట్మెంట్ అనంతరం మెరుగైన వైద్యం కోసం ఖమ్మం పంపించారు. ట్రీట్మెంట్ పొందుతూ మృతి చెందారని చెప్పారు. వీరిద్దరి చావుతో రెండు గ్రామాల్లో విషాదం నెలకొంది.

# కనీస వేతన చట్టాలను అమలు చేయాలి

**- ఐఎఫ్టీయు నేత శ్రీనివాస్**



**కొత్తగూడెం, మే25, ప్రజాజ్యోతి:** వివిధ పరిశ్రమలలో కనీస వేతన చట్టాలను అమలు చేసే పరిస్థితి లేదని తక్షణమే వాటి అమలుకై పూనుకోవా లని లేకపోతే పోరాటం తప్పదని భారత కార్మిక సంఘాల సమాఖ్య ఐ ఎఫ్ టి యు జాతీయ ప్రధాన కార్య దర్శి టి శ్రీనివాస్ పిలుపు నిచ్చారు . శనివారం రైటర్ బస్తీలో జరిగిన ఐఎఫ్టియు జిల్లా కమిటీ సమావేశంలో అయన మాట్లాడారు. దేశానికి స్వతం త్రం వచ్చి 75 ఏళ్లు అవుతున్న ఇప్పట వరకు కనీస వేతన చట్టాలను అమలు చేపించడంలో ఈ ప్రభుత్వా లు విఫల మవుతున్నాయని బడా పెట్టు బడి కార్పోరేటు సంస్థలకి ఊడిగం చేస్తూ పబ్బం గడుపుతు న్నారని వార న్నారు. రెక్కాడితే డొక్కా డని ఎంతోమంది కార్మికులు తమ పొట్టకూటి కోసం పని చేస్తుంటే వారికి వచ్చే వేతనాలలో కూడా కోత లు విధిస్తూ ఎట్టి చాకిరి చేపించు కుంటున్నారని వారు అన్నారు. కేంద్ర ప్రభుత్వం 44 లేబర్ చట్టాలను రద్దుచేసి నాలుగు లేబర్ కోడలుగా చేసి కార్మిక హక్కులను కాలరాయ డం కోసం పూనుకుందని అన్నారు. బిజెపి ఇతర రాష్ట్రాలలో ఈ నాలుగు లేబర్ చట్టాలను వ్యతిరేకిస్తూ తీర్మా నం చేయాలని కోరారు. వివిధ పరిశ్ర మలలో 73 జీవోలని కనీస వేతన చట్టంగా అమలు చేసే పరిస్థితి చేపిం చే పరిస్థితి ఈ ప్రభుత్వాలకు లేదని వారన్నారు చట్టాలు ఉన్నోడి చుట్టా లుగా మార్చుకొని కార్మిక హక్కులను కాలరాస్తూ బానిస వర్గంలోకి తీసుకెళ్తున్నారని ఆయన అన్నారు. అనేక ప్రభుత్వ రంగ సంస్థలని కేంద్ర ప్రభుత్వం ప్రవేట్ పరం చేస్తూ ఆదానీ అంబానీ జేబు సంస్థగా మార్చడం కోసం నరేంద్ర మోడీ ప్రభుత్వం పూనుకున్నదని ఆయన గుర్తు చేశారు. నరేంద్ర మోడీ ప్రభుత్వం కార్మిక సంఘాలను టార్గెట్ చేస్తూ కొత్త జీవోలను కొత్త చట్టాలను తీసు కొస్తూ కార్మికులని కార్మిక సంఘా లకు దూరం చేస్తుందని అదే క్రమం లో బిజెపి,ఆర్ఎస్ఎస్ తన భావాజా లాన్ని కార్మిక వర్గంలో తీసుకువచ్చి వారిని కార్మిక సంఘా లకు దూరం చేస్తున్నారని ఆవేదన వ్యక్తంచేశారు. కనీస వేతన చట్టాల ను అమలు చేయకపోతే కార్మికులతో ఏకమై భవిష్యత్తు కార్యక్రమాన్ని రూపొం దించుకొని పోరాటం నిర్వహిస్తామని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఐ ఎఫ్ టి యు జిల్లా ప్రధాన కార్యదర్శి కే సారంగపాణి,జిల్లా ఉపాధ్యక్షుడు గౌని నాగేశ్వరరావు, నాయకులు వీరమల్ల మల్లయ్య, నరాటి వెంకటేశ్వర్లు, రాయాండ్ల కోటిలింగం,ఎనగంటి రమేష్ వెంకటమ్మ తదితరులు ఉన్నారు.

## సింగరేణి ఉద్యోగుల ఔదార్యం



**మణుగూరు రూరల్, మే 25, ప్రజాజ్యోతి:** కాలికి గాయంతో ఇబ్బంది పడుతున్న కాంట్రాక్ట్ కార్మికురాలికి 3200 ఆర్థిక సహాయం సింగరేణి కాలరీస్ మణుగూరు ఏరియా మైన్స్ వొకేషనల్ ట్రైనింగ్ సెంటర్ (ఎం వి టి సి) లో పిట్ సేఫ్టీ కమిటీ శిక్షణ పొందుతున్న సింగరేణి ఉద్యోగులు(గుర్తింపు మరియు ప్రాతినిధ్య సంఘాలకు చెందిన ప్రతినిధులు) కాలికి గాయమై ఆర్థికంగా ఇబ్బంది పడుతున్న సింగరేణి పారిశుద్ధ్య కాంట్రాక్ట్ కార్మికురాలు చల్లా వెంకట నరసమ్మ కు 3200 ఆర్థిక సహాయం అందజేసి తమ ఔదార్యాన్ని చాటుకున్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ఎం వి టి సి మేనేజర్ జి నాగేశ్వరరావు మాట్లాడుతూ కష్టాల్లో ఉన్న తోటి వారిని ఆదుకోవాలని తలంపుతో ఆర్థిక సహాయం అందజేసిన కార్మిక సంఘాల ప్రతినిధులను ఉద్యోగులను ఆయన అభినందించారు. వెంకట నరసమ్మ త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఎం వి సి అడిషనల్ మేనేజర్ గూగులోత్ లక్ష్మణ్, సర్వర్ నబి, శిక్షణ పొందుతున్న సింగరేణి ఉద్యోగులు తదితరులు పాల్గొన్నారు.

## తీన్మార్ మల్లన్నను అత్యధిక మెజార్టీతో గెలిపించండి



**ఇల్లందు, మే 25, ప్రజాజ్యోతి:** ఖమ్మం – వరంగల్ – నల్గొండ పట్ట భద్రుల శాసన మండలి ఉప ఎన్ని కల్లో పట్టభద్రులు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి తీన్మార్ మల్లన్నకు మాదిగ, ఉపకులాలకు చెందిన వారు మొదటి ప్రాధాన్యత ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని టియంఆ ర్పిఎస్ జిల్లా అధ్యక్షుడు, మహబూ బాబాద్ జిల్లా ఇంచార్జ్, దళిత రత్న మేకల శ్యామ్ మాదిగ కోరారు. శని వారం స్థానిక విలేక రులతో మాట్లా డుతూ రాష్ట్ర ముఖ్య మంత్రి, పీసీసీ అధ్యక్షుడు రేవంత్ రెడ్డి సూచన మేర కు తెలంగాణ మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి వ్యవస్థాపక అధ్య క్షుడు ఇటుక రాజు మాదిగ, టియం ఆర్పిఎస్ రాష్ట్ర కమిటీ ఆదేశాల మేర కు కాంగ్రెస్ అభ్యర్థి తీన్మార్ మల్లన్న గెలుపు కోసం కృషి చేయాలని కోరారు.

## వేడుకలకు ముస్తాబవుతున్న కట్ట మైసమ్మ గుడి

**- 26వ తేదీన రంగరంగ వైభవంగా బోనాల జాతర**



**బూర్గంపహాడ్, మే 25, ప్రజాజ్యోతి:** బూర్గంపాడు మండలంలోని సార పాక సుందరయ్య కాలనీలో కొలువై ఉన్నటువంటి శ్రీ కట్ట మైసమ్మ తల్లి తృతీయ సంవత్సర ఉత్సవాలు ఈనెల 26వ తేదీన ఘనంగా నిర్వహించేటం దుకుగాను ఆలయ కమిటీ సన్నాహా లు చేస్తున్నారు. సుందరయ్య కాలనీ ఏర్పడక ముందునుండే కట్ట మైసమ్మ తల్లి ఇక్కడ కొలువై ఉందని కట్ట మెస మ్మ తల్లి వల్లే సుందరయ్య కాలనీ ఎంతో అభివృద్ధి చెందిందని అందు కుగాను కట్ట మైసమ్మ తల్లి జాతరను సుందరయ్య కాలనీ వాసులు ఘనం గా నిర్వహిస్తున్నారని ఆలయ కమిటీ తెలియజేశారు. ఈనెల 26వ తేదీ ఆదివారం ఉదయం 10 గంటల నుండి ఘనంగా పూజలు నిర్వహించి బోనాలతో అమ్మవారిని సంతృప్తి పరిచి అమ్మవారి కటాక్షాలు అందరూ పొందాలని ఈ సందర్భంగా ఆలయ కమిటీ తెలియజేశారు. అదేవిధంగా 26వ తేదీన మధ్యాహ్నం కట్ట మైస మ్మ తల్లి జాతరకు విచ్చేసిన భక్తులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించి తీర్థ ప్రసాదాలు అందిం చడం జరుగు తుందని అందుగ్గాను కట్ట మైసమ్మ తల్లి జాతరకు అందరు విచ్చేసి అమ్మవారి కృపకు పాత్రులు కావాలని ఆలయ కమిటీ తెలియజేశారు.

## విజయవంతమైన ఎస్బీఐ మెగా క్రాఫ్ లోన్ మేళా



**ములకలపల్లి, మే 25, ప్రజాజ్యోతి:** రైతులు తమ పంట రుణాలను సకాలంలో రెన్యువల్ చేసుకుంటే ప్రభుత్వం నుంచి వచ్చే మూడు శాతం వడ్డీ రాయితీ కి అర్హులవుతారని ఎస్బిఐ రీజినల్ మేనేజర్ ఎం సత్యనారాయణ తెలిపారు. ఎస్బిఐ ములకలపల్లి శాఖ ఆధ్వ ర్యంలో శనివారం మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణంలో మెగా క్రాఫ్ లోన్ మేళా నిర్వహించారు. ఈ మేళాకు ఎస్బిఐ కొత్తగూడెం రీజినల్ మేనేజర్ ఎం సత్యనారాయణ హాజరై రైతులకు ఎస్బిఐ అందిస్తున్న సేవల గురించి వివరించారు. తమ బ్యాంకు రైతులకు అతి తక్కువ వడ్డీ రేటుతో రుణాలు అందిస్తుం దన్నారు. సకాలంలో పంట రుణాలు రెన్యువల్ చేసుకుంటే ప్రభుత్వం నుంచి వచ్చే 3 శాతం వడ్డీ రాయితీకి అర్హులు అవుతారని, తెలిపారు. ఈ మేళా నందు 200 కొత్త రుణా లు, 50 పంట రుణాల రెన్యువల్ దరఖాస్తులు వచ్చాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఫిల్డ్ ఆఫీసర్ అశోక్ కుమార్ మండలంలోని రైతులు పాల్గొన్నారు.

## నర్సింగ్ విద్యార్థిని మృతి పై సమగ్ర విచారణ చేపట్టాలి

**- సిద్దెల తిరుమల రావు**



**మణుగూరు రూరల్, మే 25, ప్రజాజ్యోతి:** భద్రాచలం పట్టణంలోని జరిగిన నర్సింగ్ విద్యార్థిని మృతి పై రాష్ట్ర ప్రభు త్వం సమగ్ర విచారణ చేపట్టాలని, బాధ్యులైన దోషులను కఠినంగా శిక్షిం చాలని మాది గ జేఏసీ రాష్ట్ర ప్రచార కార్య దర్శి సిద్దెల తిరుమల రావు డిమాండ్ చేశారు. శనివారం ఆయన మీడి యాతో మాటా డుతూ.. నర్సింగ్ కళాశా ల లో జరిగిన సంఘటన దారుణమని, విద్యార్థి కారుణ్యపై మృతి పై సమగ్ర విచారణ జరిపి యాజమాన్యం, బాధ్యులు పై తగిన చర్యలు తీసుకోవాలని కోరారు. భద్రాచలం పట్టణంలో ఉన్న మారుతి నర్సింగ్ కాలే జీలో విద్యార్థి మృతి సంఘటన అత్యంత దారుణ మన్నారు. విద్యార్థి పగిడిపల్లి కారుణ్య బాత్రూం లో జారి పడి విద్యార్థి మరణిం చిందని, యాజమాన్యం చెప్పటం ఎన్నో అనుమానాలకు తావిస్తుం దన్నారు. సీసీ కెమెరాలో మాత్రం బిల్డింగ్ పై నుంచి పడి చనిపోయినట్లు ఉందని పేర్కొన్నారు. కళాశాల యాజమాన్యం మాత్రం విద్యార్థిని మరణాన్ని లెక్క లేని విధం గా వ్యవహరించి మాట్లాడటం దుర్మాం గమన్నారు. విద్యార్థిని మరణానికి కార ణమైన నర్సింగ్ కాలేజ్ నుంచి అధికా రులు వెంటనే సీజ్ చేయాలని, బాధి త విద్యార్థి నీ కుటుంబానికి తగు న్యాయం చేయాలన్నారు. విద్యార్థి కారుణ్య మర ణంపై సమగ్ర విచారణ జరిపి విద్యార్థి తల్లిదండ్రులకు తగిన న్యాయం చేయా లని, కాలేజీ యాజమాన్యం పై చట పరమైన చర్యలు తీసుకోవాలని ప్రభు త్వాన్ని తిరుమల రావు డిమాండ్ చేశారు. లేని పక్షంలో అన్ని సంఘాల నాయ కులతో కలిసి ఆందోళన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు.

## ఆర్ఎంపీలు మితిమీరిన వైద్యం చేయొద్దు

**- సమస్యాత్మక గ్రామాలపై ప్రత్యేక దృష్టి**

**- విధుల పట్ల నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తప్పవు**

**- అజ్మీర వెంకటేశ్వరరావు**



**అశ్వారావుపేట, మే 25, ప్రజాజ్యోతి:** వైద్య సిబ్బంది క్షేత్రస్థాయిలో సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలని గ్రామాలలో ఆర్ఎంపీలు అధిక మోతాదులో యాంటీబయాటిక్స్ ఇస్తూ, మితిమీరిన వైద్యం చేయొద్దని సబ్ యూనిట్ అధికారి అజ్మీర వెంకటేశ్వర రావు అన్నారు. శనివారం నియోజకవర్గ కేంద్రంలోని పాత క్లస్టర్ కార్యాల యంలో ఆయన వినాయకపురం, గుమ్మడవల్లి, దమ్మపేట, పట్వారిగూడెం ప్రాథమిక ఆరోగ్యకేంద్రాల పర్యవేక్షకులు, హెల్త్ అసిస్టెంట్ లతో అత్యవసర సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వెంకటేశ్వరరావు మాట్లాడుతూ గత సంవత్సరం మలేరియా, డెంగ్యూ కేసులో నమోదైన సమస్యాత్మక గ్రామాలపై క్షేత్రస్థాయిలో వైద్య సిబ్బంది ప్రత్యేక దృష్టి సారించాలని, ఆర్ఎంపీలు ప్రైవేట్ హాస్పిటల్స్ లో జ్వరాల కారణంగా నమోదయ్యే కేసులను పరిశీలించి వెంటనే చర్యలు తీసుకోవాలని సూచించారు. ప్రతి నెల 7వ తేదీ నుండి 15వ తేదీ వరకు జ్వరసర్వే నిర్వహించాలని గ్రామాల్లోని ఇంటింటికీ వెళ్లి ప్రతి వ్యక్తిని పరీక్షించాలన్నారు. అవసరం అనుకున్న గ్రామాలలో వైద్యాధికారులతో వైద్య శిబిరాలు నిర్వహించాలని, క్షేత్రస్థాయిలో వైద్య సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని, నిర్లక్ష్యం వహిస్తే శాఖాపరమైన చర్యలు తప్పవని హెచ్చరించారు. ఈ సమావేశంలో హెచ్ఈఓ రాజు, హెచ్ఎస్ లు శ్రీనివాస్, రామారావు, బషీరుద్దీన్, హెచ్ఎస్ దుర్గమ్మ, హెల్త్ అసిస్టెంట్ లు సత్యనారాయణ, ప్రసాద్ ,రవి, సతీష్,గోపాల్, ఆర్జ్యా ,వెంకటేశ్వర్లు, భాస్కర్, కిషోర్ రెడ్డి, ఎంటీఎస్ విజయరెడ్డి తదితరులు పాల్గొన్నారు.


## విత్తనాల కొనుగోలుపై రైతులకు అవగాహన సదస్సు



జూలురూపాడు,మే 25 ప్రజాజ్యోతి

జూలూరుపాడు మండల పరిధిలోని మాచినిపేట గ్రామంలో విత్తన కొనుగోలులో రైతులు తీసుకోవలసిన జాగ్రత్తలపై మండల వ్యవసాయ అధికారి ఎస్ రఘు దీపిక ఆధ్వర్యంలో శనివారం అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా జిల్లా వ్యవసాయ అధికారి వేల్పుల బాబు రావు హాజరై ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వానాకాలంలో వరి, పత్తి, కందులు ఇతర పంటలు సాగు చేయుటకు రైతులు సిద్ధంగా ఉన్నారన్నారు.రైతులు విత్తనాలను కొనుగోలు చేసేటప్పుడు లైసెన్స్ ఉన్న డీలర్ వద్ద మాత్రమే విత్తనాలు కొనుగోలు చేసుకోవాలని, విత్తనాలు కొనుగోలు చేసే ముందు విత్తన సంచి మీద కంపెనీ పేరు,విత్తనరకం, బ్యాచ్ నెంబర్,లాట్ నెంబర్,రేటు ఉన్నదో పరిశీలించాలన్నారు. విత్తనం కొనుగోలు చేశాక రైతు తప్పకుండా బిల్ రశీదు తీసుకొని,అది పంట కాలం అయిపోయే వరకు భద్రపరుచుకోవాలని రైతులకు సూచించారు. గ్రామం లో లూజు విత్తనాలు, తక్కువ, ఎక్కువ ధరలకు విత్తనాలు అమ్మే వారెవరైనా వస్తే రైతులు వ్యవసాయ అధికారులకు సమాచారం ఇవ్వాలని కోరారు. ఈ కార్యక్రమంలో కొత్తగూడెం సహాయ సంచాలకులు దండ రమేష్ , ఎఈఓ బి.గోపీ కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## పూజారి సత్యనారాయణను ఎమ్మెల్సీగా గెలిపించుకుందాం



భద్రాద్రి కొత్తగూడెం, మే 25 ప్రజాజ్యోతి

నల్గొండ ఖమ్మం వరంగల్ పట్టబద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో 38వ సీరియల్ నెంబర్ పై రిటైర్డ్ ఎంఈఓ పూజరి సత్యనారాయణకి మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని జాతీయ మానవ హక్కుల కమిటీ రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ మొగుళ్ళ భద్రయ్య పిలుపుమేరఅన్ని జిల్లాలోపట్టభద్రులకు విజ్ఞప్తి చేశారు. జిల్లాలోని 33 గ్రామాలు విస్తృత పర్యటన చేశారు. సామాజిక ఉద్యమకారులు, మేధావులు, విద్యావంతులు, పట్టభద్రులు నేషనల్ హ్యూమన్ రైట్స్ కి ఆత్మీయ స్వాగతం పలికారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అవినీతి అక్రమాలకు తావులేని సమాజం కోసం కృషి చేస్తున్న జాతీయ మానవ హక్కుల కమిటీ బలపరిచిన స్వతంత్ర ఎమ్మెల్సీ అభ్యర్థి రిటైర్డ్ ఎంఈఓ పూజరి సత్యనారాయణ గారికి మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని కోరారు. భారత రాజ్యాంగం ఇచ్చిన హక్కులతో ప్రశ్నించేతత్వాన్ని అలవర్చుకోవాలని అన్నారు. అవినీతి అక్రమార్కులను వదిలిపెట్టేది లేదని సమాజంలో దోషులుగా చూపిస్తామని స్పష్టం చేశారు. ప్రతి సందర్భంలో తనకు అండగా ఉండి న్యాయం ధర్మం వైపు నిలిచిన అవినీతి అక్రమాలు లేని సమాజం కోసం మేము చేస్తున్న పోరాటంలో మీరందరు భాగస్వాములు కావాలని పట్టభద్రులకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో భద్రాది కొత్తగూడెం పాల్వంచ తోట రాధాకృష్ణ చెంచాని శ్రీనివాసరావు ఎలుక కరుణ కుమార్, గోపి కిరణ్ రత్నాలీలావతి తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## రేపటి నుండి జీలుగు విత్తనాల పంపిణీ

బూర్గంపహాడ్, మే 25, ప్రజాజ్యోతి:

బూర్గంపహాడ్ మండల కేంద్రంలోని సొసైటీ కార్యాలయంలో జీలుగు లు కొనుగోలు చేయాలని సొసైటీ కార్యాలయం శనివారం ఓ ప్రకటనలో తెలిపారు .జీలుగులు కావలసిన రైతులు తమ ఆధార్ బికార్డు , భూమి పత్రాలతో వ్యవసాయబి శాఖ వారి నీ సంప్రదించి వారి దగ్గర టోకెన్ తీసుకొని సొసైటీ బూర్గం పహాడ్ నందు టోకెన్ సమర్పించి జీలుగు బస్తాలను కొనుగోలు చేయాలని తెలిపారు. ఈ అవకాశాన్ని మండలంలోని రైతులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

# రహదారిపై కూలిన భారీ వృక్షం రాకపోకలకు తీవ్ర అంతరాయం

### - ఎస్సై రాజమౌళి చొరవతో రాకపోకల పునరుద్ధరణ

ములకలపల్లి, మే 25, ప్రజాజ్యోతి:

మండల పరిధిలోని పాత గంగారం శివారు ప్రధాన రహదారిపై భారీ వృక్షం నెలకొరగటం తో రాకపోకలకు తీవ్ర అంతరాయం కలిగింది. గత వారం రోజులుగా కురుస్తున్న వర్షానికి శనివారం ఓ భారీ వృక్షం ఆకస్మాత్తుగా రహదారిపై పడిపోయింది. జగన్నాధపురం నుంచి దమ్మపేట వైపు వెళ్ళటానికి ఇది ఒక్కటే ప్రధాన రహదారి కావడంతో ఎక్కడి వాహనాలు అక్కడే నిలిచిపోయాయి. భారీ వృక్షం కావడంతో చిన్నా చితక యంత్రాలకు ఆ వృకాశాన్ని కదిలించే పరిస్థితి లేకుండా పోయింది . భారీ వృక్షం రహదారికి



అడ్డంగా ఉండడంతో రోడ్డుకు ఇరువైపులా కిలోమీటరు మేర వాహనాలు నిలిచిపోయాయి. విషయం తెలుసుకున్న స్థానిక ఎస్సై రాజమౌళి తన సిబ్బందితో సహా హుటాహుటిన సంఘటన స్థలానికి చేరుకొని స్థానికుల సహాయంతో కోత యంత్రాలను పిలిపించి, రెండు గంటల పాటు శ్రమించి వృక్షాన్ని ముక్కలుగా కోయించి, రహదారి పై నుంచి తొలగించి రాకపోకలను పుణవృద్ధరించారు. సంబంధిత ఆర్ అండ్ బి శాఖ అధికారులు పట్టించుకోకపోయినప్పటికీ ఎస్సై ప్రత్యేక చొరవ చూపి రోడ్డుకు అడ్డంగా పడివున్న వృక్షాన్ని తొలగించి సకాలంలో రాకపోకలను పునవృద్ధరణ ఎస్సై చూపిన చొరవను మండల వాసులు, వాహనదారులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.



## రైతులకు అవగాహన సదస్సు



టేకులపల్లి, మే 25, ప్రజాజ్యోతి:

మండలంలోని పలు గ్రామాలలో విత్తనాల గురించి ఏఓ అన్నపూర్ణ ఆధ్వర్యంలో శనివారం అవగాహన సదస్సు ఏర్పాటు చేశారు. ఏఓ మాట్లాడుతూ వ్యవసాయ శాఖ ద్వారా అనుమతి పొందిన అధికృత డీలర్ల దగ్గర మాత్రమే రైతులు విత్తనాలు కొనుగోలు చేయాలన్నారు. రైతులు విత్తనాలు కోనుగోలు చేసిన దుకాణం నుంచి తప్పనిసరిగా రసీదు తీసుకొని పంటకాలం పూర్తి అయ్యేవరకు భద్రంగా దాచుకోవాలని సూచించారు. అధిక దిగుబడి వస్తుందని, తక్కువ రేట్ కి వస్తుందని మోసం చేసే వ్యక్తుల పట్ల జాగ్రత్తగా ఉండాలని తెలిపారు. విత్తన ప్యాకెట్ మీద తయారీ తేదీ, కాలం ముగిసే తేదీ చూసుకోవాలన్నారు. కలుపు రాకుండా ఉండే గ్లైపోసెట్ కలిగిన విత్తనాలు (బిటి-3) అమ్మితే వ్యవసాయ శాఖ అధికారులకు తెలియజేయాలన్నారు. గ్రామాలలో తిరుగుతూ ఎవరైనా విత్తనాలు అమ్మితే వ్యవసాయ, పోలీస్ అధికారులకు తెలియజేయాలని పేర్కొన్నారు.

# ఉపాధి కూలీల సమస్యలు పరిష్కరించాలి

భద్రాచలం,మే 25, ప్రజాజ్యోతి

ఉపాధి కూలీల సమస్యలు పరిష్కరించాలని, ఉపాధి పని చేస్తున్న కూలీలకు కనీసం రోజుకు 600 రూపాయలు ఇవ్వాలని వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు గడ్డం స్వామి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. భద్రాచలం పట్టణ శివారులో ఉపాధి పని చేస్తున్న పని ప్రదేశాన్ని వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు గడ్డం స్వామి పర్యటించారు.శ్రమకు తగ్గ ఫలితం రావడంలేదని, మండుటెండలో పనిచేసిన రోజు కూలి 90 రూపాయల లోపు పడుతుందని ఉపాధి కూలీలు ఆవేదన వ్యక్తం చేశారు. ఉపాధి పని ప్రదేశంలో టెంట్లు, మంచినీరు మొదలగు సౌకర్యాలు అందుబాటులో లేవని కూలీలు వాపోయారు. ఈ సందర్భంగా గడ్డం స్వామి మాట్లాడుతూ ఉపాధి పథకం ఎవరి దయాదాక్షిన్యాల వల్ల రాలేదని 2004లో వామపక్షాలు నిర్వహించిన పోరాటాలు, పార్లమెంటులో వారి కృషి ఫలితంగా ఉపాధి చట్టం వచ్చిందని దీనిని పటిష్టంగా అమలు చేయాల్సిన బాధ్యత పాలకులపై ఉన్నదని అన్నారు. కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం ఉపాధి హామీ చట్టాన్ని నిర్వీర్యం చేసేందుకు కుట్ర పన్నుతోందని విమర్శించారు. ఉపాధి పనులు చేస్తున్న కూలీలకు సరి అయిన వేతనాలు రాకపోవడం దారుణం అని అన్నారు. ఉపాధి పని ప్రదేశాలలో టెంట్లు,



మంచినీరు సౌకర్యాలు ఉండాలని చట్టంలో చెబుతున్న అవి అమలు జరగకపోవడం అన్యాయమని అన్నారు. ఉపాధి హామీ పని దినాలను 200 రోజులకు పెంచాలని, కొలతలతో సంబంధం లేకుండా రోజు కూలి ఆరు వందల రూపాయలు ఇవ్వాలని, పని ప్రదేశాలలో మంచినీరు టెంట్లు మొదలగు సౌకర్యాలు కల్పించాలని పలుగు, పారా పదునుకు ప్రత్యేక నిధి కేటాయించాలని గడ్డం స్వామి డిమాండ్ చేశారు. ఈ పర్యటన కార్యక్రమంలో కురసా రమణ, రాధా ,నాగమణి, లక్ష్మీ తదితరులు పాల్గొన్నారు.

## ఖాజా గౌస్ మోహినుద్దీన్‌కు ఘన సన్మానం



ఇల్లందు, మే 25, ప్రజాజ్యోతి:

ఇల్లందు సీనియర్ కాంగ్రెస్, ఐఎన్టియుసి నేత ఖాజా గౌస్ మోహినుద్దీన్ ను పంజాబ్ రాష్ట్రంలోని ఆనంద్ పుర్సాహిబ్ పార్లమెంట్ ఎన్నికల కో - అబ్జర్వర్ గా నియమించినందుకు శనివారం పలు ప్రాంతాల్లో శాలువాలు, పూలమాలలతో ఘనంగా సన్మానించారు. పట్టణంలోని 6వ వార్డుతో పాటు ఐఎన్టియుసి



కార్యాలయంలో నేతలు సన్మానించి హర్షం వ్యక్తం చేశారు. పంజాబ్ రాష్ట్రంలోని ఆనంద్ పుర్సాహిబ్ పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి గెలుపులో ఖాజా గౌస్ మోహినుద్దీన్ కీలక పాత్ర పోషించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఐఎన్టియుసి నాయకులు జె. వెంకటేశ్వర్లు, మహబూబ్, అన్వర్, ఖాలీద్ ఖాన్, కాంగ్రెస్ నాయకులు కమల్ కుమార్ కోరి, చిన్న శ్రీను, నందు ఠాగూర్, వై. రానేశ్వరి, బీజ్జ శ్రీమరహి, బంధం లక్ష్మి, మాధురి చౌరాసియా, రాజేందర్ ఠాగూర్, ఎస్. కె. ముంతాజ్, ఎస్. కె. రఫీ తదితరులు పాల్గొన్నారు.

# తీన్మార్ మల్లన్నను గెలిపించాలి :ఎమ్మెల్యే కోరం

**టేకులపల్లి, మే25, ప్రజాజ్యోతి:**



ఈనెల 27న జరగనున్న ఖమ్మం - వరంగల్ - నల్గొండ పట్టభద్రుల శాసన మండలి ఉప ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి తీన్మార్ మల్లన్నకు మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని ఎమ్మెల్యే కోరం కనకయ్య కోరారు. శనివారం మండలంలోని ఉమ్మడి పెగళ్లపాడు గ్రామపంచాయతీలో జరిగిన సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రజల గొంతుకల ప్రజా సమస్యలపై గత ప్రభుత్వంలో నిరంతరం పోరాడిన వ్యక్తి తీన్మార్ మల్లన్న అని కొనియాడారు. పట్టభద్రులు అలోచించి మల్లన్నను అత్యధిక మెజారిటీ తో గెలిపించాలని కోరారు. అనంతరం ముత్యాలంపాడ్ క్రాస్ రోడ్‌లో విస్తృతంగా ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు భూక్య దేవా నాయక్, ఎంపీపీ బానోత్ మౌనిక, ఎంపీటీసీ సరోజ, కాంగ్రెస్ నాయకులు కోరం సురేందర్, లక్కినేని శ్యామ్, నాయకులు భూక్య సర్దార్ నాయక్, బానోత్ రవి కుమార్, బానోత్ శంకర్, ఈది గణేష్, లక్కినేని మురళి, లునవత్ భద్రు, బోడ మంగీలాల్, మూడ్ సంజీవ్, పూన్య నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# కారుణ్య మృతిపై సిట్టింగ్ జడ్జితో విచారణ జరిపించాలని డిమాండ్

**- మారుతి కాలేజీని సీజ్ చేయాలి..**
**- కాలేజీ యాజమాన్యం వేధింపులే కారణమా... కుటుంబ సమస్యలా..**
**- కలెక్టర్, సంబంధిత అధికారులు స్పందించాలి**
**- పీడీఎస్‌యూ డివిజన్ కార్యదర్శి మునిగేల శివ ప్రశాంత్**

**భద్రాచలం, మే 25, ప్రజాజ్యోతి**




భద్రాచలం కాలేజీ విద్యార్థిని మృతి చెందిన సందర్భంగా పి డి ఎస్ యూవిజన్ కార్యదర్శి మునిగల శివ ప్రశాంత్ మాట్లాడుతూ ఆర్థిక రాజకీయ అంగ బలంతో జరిగిన నేరాలను కప్పి పెడుతూ బడుగు బలహీన వర్గాల కు చెందిన విద్యార్థిని జీవితాలతో చెలగాటం ఆడుతుది..మారుతి నర్సింగ్ కాలేజ్ యాజమాన్యం చేసే అనేక నేరాలను ఈ సమాజంలో ఉండే బుద్ధి జీవులు మేధావులు ప్రగతిశీల శక్తులు బట్టబయలు చేసేందుకు రావాలని విజ్ఞప్తి చేస్తున్నాం. డబ్బు అహంకారంతో జరిగిన వాస్తవ సంఘటనలను మసి పూసి మారేడు కాయ చేస్తున్నారు. వాస్తవ విషయాలను ఎత్తిచూపేందుకు విద్యార్థి సంఘాలు బలమైన విద్యార్థి ఉద్యమాన్ని చేపడతామని మారుతి నర్సింగ్ కాలేజీ యాజమాన్యాన్ని హెచ్చరిస్తున్నాం. భద్రాచలం లోని ప్రైవేట్ మారుతి నర్సింగ్ కళాశాలలో చదువుతున్న మొదటి సంవత్సరం విద్యార్థిని పగిడిపల్లి కారుణ్య అనుమానస్పద మృతి పై ప్రభుత్వం స్పందించి సెట్టింగ్ జడ్జితో విచారణ జరిపి కళాశాల యాజమాన్యంపై చట్టపరమైన చర్యలు తీసుకొని మరే విద్యార్థినికి అన్యాయం జరగకుండా భద్రత కల్పించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. పగిడిపల్లి కారుణ్య మృతి పట్ల అనేక అనుమానాలు కనిపిస్తున్నాయని, కళాశాల యాజమాన్యం కుమారుడి నిర్లక్ష్యం వేధింపుల వల్లనే విద్యార్థిని చనిపోయిందని బలమైన వాదనలు వినిస్తున్న ప్రభుత్వ అధికారులు యాజమాన్యంపై చట్టపరమైన చర్యలు ఎందుకు తీసుకోలేదు అన్నది అనుమానాలకు దారితీస్తుందని. దళిత విద్యార్థిని చనిపోతే కుటుంబ సభ్యులను మభ్యపెట్టి ఆశ చూపించి 25 లక్షలు రూపాయల డబ్బుతో మారుతి కళాశాల యాజమాన్యం మధ్యవర్తుల సహాయంతో హత్యను, ఆత్మహత్యగా చిత్రీకరించారని ప్రచారం జరుగుతుందని ఆయన అన్నారు. మారుతి కళాశాల పై ప్రభుత్వ ఉన్నత అధికారులకు ఆర్థిక స్నేహ సంబంధాల వల్ల మారుతి కళాశాల పై ఎటువంటి చర్యలు తీసుకోకుండా యాజమాన్యాన్ని కాపాడడం స్పష్టంగా కనిపిస్తుందని అన్నారు.

పగిడిపల్లి కారుణ్య మృతికి కారణమైన కళాశాల యాజమాన్యం పై ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ నమోదు చేయాలని, అను మానాస్పద మృతి పై సిట్టింగ్ జడ్జితో పూర్తి ఎంక్వ యిరీ జరిపించాలని, మృతి కి కారణమైన మారుతి నర్సింగ్ కళాశాల గుర్తింపు తక్షణమే రద్దు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

# అక్రమ గుట్ట తవ్వకాలను నిలిపివేయాలి

**- అక్రమంగా ఇసుక ర్యాంపులకు తరలిస్తున్నగ్రావెల్**
**- జేసీబీ యంత్రాలను లారీలను సీజ్ చేయాలి**
**- సంబంధిత అక్రమార్కులపై చర్యలు తీసుకోకపోతే ఉద్యమిస్తాం**
**- సీపీఐ ఎంఎల్ మాస్ లైన్ (ప్రజా పంథా)**
**- కొండా చరణ్**

**దుమ్ముగూడెం, మే 25, ప్రజా జ్యోతి.**



దుమ్ముగూడెం మండలం లోని డబ్ల్యు ఎల్ రేగుబల్లి గ్రామంలో జరుగుతున్న అక్రమ ప్రభుత్వ గుట్ట తవ్వకాలను రెవెన్యు వారు జోక్యం చేసుకొని నిలిపివేయాలని సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ (ప్రజా పంథా) పార్టీ ఆద్వర్యంలో దుమ్ముగూడెం మండల రెవెన్యూ కార్యాలయం అధికారికి ఆర్ ఐ కు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ (ప్రజా పంథా) పార్టీ భద్రాచలం డివిజన్ కార్యదర్శి కొండ చరణ్ మాట్లాడుతూ రేగుపల్లి గ్రామంలో ఉన్న ప్రభుత్వ గుట్టని కొంతమంది ఎటువంటి అనుమతులు లేకుండా ఇష్టానుసారంగా రాత్రి పగలు తేడా లేకుండా భారీ యంత్రాలైన జెసిబి లతో తవ్వకాలు జరుపుతూ లారీలతో ఇసుక ర్యాంపు లోకి రోడ్డు వేయడానికి వందలాది ట్రిప్పులు తోలుతున్నారు ఇప్పటికే నాలుగు రోజులుగా ఇది కొనసాగుతుంది ఇది ఇట్లాగే కొనసాగితే ఆ గ్రామం ప్రజలకు భవిష్యత్ లో తీవ్రమైన ఇబ్బందులు ఏర్పడతాయి ఎందుకంటే గ్రామంలో ఉన్న పశువులు మేత కోసం, స్మశాన వాటిక కోసం కాల కాల క్రమేణా పెరుగుతున్న జనాభా కారణంగా ఇళ్ల స్థలాల కోసం తదితర అవసరాలకు ఈ గుట్టనే ఇక్కడి ప్రజలు వుపయోగిస్తారు కాబట్టి ప్రజల అవసరాలను, బలహీనతలను అడ్డం పెట్టుకొని ప్రజా సంపద అయిన గ్రావెల్ ను కొందరు లూటీ చేస్తున్నారని అన్నారు గ్రామస్తులు అవసరాల కోసం తట్టెడు గ్రావెల్ తీసుకుపోయిన అడ్డుపడే రెవిన్యూ అధికారులకి ఇక్కడ జరుగుతున్న లూటీ కనబడడం లేదా అని ప్రశ్నించారు గ్రావెల్ మట్టి ఇసుక ఒక్క ట్రక్కు సైతం అక్రమంగా తరలిస్తే ఆ వాహనాల పైన ఆ వ్యక్తుల పైన కేసులు పెట్టే రెవిన్యూ వారు ఇప్పుడు ఎందుకు స్పందించడం లేదని అన్నారు అక్రమార్కుల పట్ల ఇసుక ర్యాంపు కాంట్రాక్టర్ల పట్ల రెవెన్యు వారు ఎందుకింత మెతక వైఖరి వహిస్తున్నారని విమర్శించారు తక్షణమే అనుమతులు లెకుండా జరుగుతున్న గుట్ట తవ్వకాలను,గ్రావెల్ అక్రమ రవాణా అని నిలిపివేయాలని, ప్రభుత్వానికి చెల్లించవలసిన పన్నులు చెల్లించకుండా ఎగ్గొడుతూ ఎటువంటి అనుమతులు లేకుండా ప్రభుత్వ గుట్టని రాత్రి పగలు తేడా లేకుండా తవ్వకాలను తొలకాలు జరుపుతున్నా భారీ యంత్రాలైన జెసిబిలను లారీలను తక్షణమే సీజ్ చేయాలని సంబంధిత వ్యక్తులపై చట్టరీత్యా తగు చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు లేనియెడల ఉద్యమం తప్పదని హెచ్చరించారుఈకార్ర్యమంలో పార్టీ దుమ్ముగూడెం మండలం కార్యదర్శి దాసరి సాయన్న పార్టీ నాయకులు బాబురావు,భాస్కర్, ప్రవీణ్ తదితులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారంలో పాల్గొన్న ఎమ్మెల్యే తెల్లం వెంకట్రావు



**దుమ్ముగూడెం, మే 25, ప్రజా జ్యోతి.**

దుమ్ముగూడెం మండలం కోయ నర్సాపురం గ్రామంలో ఎమ్మెల్సీ ఎన్నికల సందర్భంగా ప్రచార కార్యక్రమాల్లో పాల్గొన్న భద్రాచలం శాసనసభ్యులు డాక్టర్ తెల్లం వెంకట్రావు, భద్రాచలం కోఆర్డినేటర్ తోటకుర రవిశంకర్, టిపిసిసి సభ్యులు బుడగం శ్రీనివాస్, సీనియర్ నాయకులు తాళ్ళపల్లి రమేష్ గౌడ్,భీమవరపు వెంకట్ రెడ్డి, ముర్రం వీరభద్రం తదితరులు పాల్గొన్నారు.

# ప్రజల్లో చైతన్యం కలిగించిన వ్యక్తి తీన్మార్ మల్లన్న

**భద్రాచలం, మే 25, ప్రజాజ్యోతి**



బిఆర్ఎస్ ప్రభుత్వం విద్యార్థి, నిరుద్యోగుల పట్ల అనుచిత వైఖరి అనునిత్యం న్యూస్ వేదికగా ప్రశ్నించే గొంతుక తీన్మార్ మల్లన్న ప్రభుత్వాన్ని ఎండగ డుతూ అలుపెరగని పోరాటం చేశారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన 100 రోజుల్లో ఎన్నికల్లో మేనిపెస్టోలో ఇచ్చిన హామీలను నెరవేర్చి, నిరుద్యోగులు, విద్యార్థుల కోసం జాబ్ నోటిఫికేషన్ విడుదల చేసి, పోటీ పరీక్షలు నిర్వహించేందుకు సిద్ధమవుతోంది. కాంగ్రెస్ ప్రభుత్వం ద్వారానే నిరుద్యోగులకు ఉద్యోగ అవకాశాలు కల్పన సాధ్యమవుతుంది. ఈనెల 27న జరగబోయే వరంగల్,నల్గొండ,ఖమ్మం ఉమ్మడి పట్టభద్రుల ఎన్నికల్లో ప్రజల పక్షాన నిలిచే కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా పోటీ చేస్తున్న తీన్మార్ మల్లన్న కి భద్రాచలం నియో జకవర్గ విద్యావంతు లందరూ బ్యాలెట్ బాక్సలో 2నెంబర్ లో 1 అని రాసి మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని భద్రాచలం మండల కాంగ్రెస్ పార్టీ ముఖ్య కార్యదర్శి దొడ్డిపట్ల కోటేష్ విద్యావంతులను, ఆయన కోరారు.

# నిరుద్యోగుల పక్షాన ప్రశ్నించే గొంతుక తీన్మార్ మల్లన్నను గెలిపించాలి

**భద్రాచలం, మే 25, ప్రజాజ్యోతి**



తెలంగాణ రాష్ట్రంలో నిరుద్యోగులకు ఉద్యోగ కల్పన కాంగ్రెస్ పార్టీ తోనే సాధ్యమవుతుందని, ఈనెల 27వ తారీఖున జరగబోయే వరంగల్-ఖమ్మం -నల్గొండ పట్టభద్రుల ఉప ఎన్నికలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి తీన్మార్ మల్లన్నను పట్టభద్రులు మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించుకోవాలని భద్రాచలం నియోజకవర్గ ఎన్.ఎస్.యూ.ఐ అధ్యక్షులు సరెళ్ళ వెంకటేష్ పట్టభద్రులు, విద్యావంతులను కోరారు. గత బిఆర్ఎస్ ప్రభుత్వంలో విద్యార్థి, నిరుద్యోగులకు జరిగిన అన్యాయాలను అనునిత్యం ప్రజల్లోకి తీసుకు వెళ్తూ, అలుపెరగని పోరాటం చేసిన వ్యక్తి తీన్మార్ మల్లన్న. అలాంటి వ్యక్తిని ఓటు వేసి గెలిపించి మండలకి పంపించడం ద్వారా నిరుద్యోగులకు బలం చేకూరుతుందని ఆయన అన్నారు. గత పదేళ్ల కాలం తెలంగాణ రాష్ట్రంలో విద్యార్థి,నిరుద్యోగులకు ఒక్క జాబ్ నోటిఫికేషన్ రిలీజ్ చేయకుండా, రిలీజ్ చేసిన నోటిఫికేషన్లకు పోటీ పరీక్షలు సక్రమంగా నిర్వహించకుండా బిఆర్ఎస్ పార్టీ పాలన కొనసాగిస్తూ ఉంటే, ఇప్పుడు పట్టభద్రుల ఎన్నికల బరిలో ఉన్న బిఆర్ఎస్, బిజెపి అభ్యర్థులు ఇద్దరు ఏడకి పోయారో సమాధానం చెప్పి పట్టబుద్రులకు ఓట్లు అడగాలని ఆయన అన్నారు. భద్రాచలం నియోజకవర్గంలో ఉన్న పట్టభద్రులు,మేధావులు అందరూ కూడా ప్రతి విషయంపై ఆలోచన చేసి మన బాబు కోసం అనునిత్యం ఆలోచన చేస్తూ పోరాడుతున్న వ్యక్తి తీన్మార్ మల్లన్న కు ఈనెల 27వ తారీఖున జరగబోయే పట్టబుద్రుల ఎన్నికల్లో బ్యాలెట్ పేపర్ నందు సీరియల్ నెంబర్ 2 లో 1 అని రాసి మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని ఆయన కోరారు.